
# విజ్ఞత

వేమూరి భాస్కరరావు



'ఆకాశం
హఠాత్తుగా కుప్పకూలిపోయి
సమస్త జగత్తూ సర్వనాశనం
అయిపోకూడదూ!
'సముద్రాలన్నీ ఒక్కసారిగా పొంగి
సర్వప్రాణి కోటినీ తనలో
కలిపేసుకోకూడదూ!
'భూమి బద్దలై మొత్తం మానవాళి అందులో
కూరుకుపోకూడదూ!

'అల్పపీడనాలు వచ్చేడుస్తున్నాయి కానీ ఓ పెద్ద ఘనపీడనం వచ్చి సర్వభూమండలం అంతరించిపోకూడదూ!' మంచం మీద పడుకుని పై కప్పుకేసి చూస్తున్న రాఘవరావు ఆలోచనలు ఈ విధంగా సాగుతున్నాయి.

'మొన్నొచ్చిన లో బీపీతో హరీమంటే ఎంతబాగుండేది! అసలీ విజ్ఞత ముండ కడుపున పడ్డప్పుడు బిడ్డ అడ్డం తిరిగి కాన్పు కష్టం అయితే ఆపరేషన్ చేసి బిడ్డను బయటకుతీశారు. అప్పుడు వాతం కమ్మింది. ఆ వాతంలో అదో, నేనో చచ్చిపోయినా బాగుండేది! మొన్నటినెలలో రోడ్డు దాటుతుండగా బస్ వాడు సడన్‌గా బ్రేక్ వెయ్యబట్టి సరిపోయింది కానీ, లేకుంటే క్షణలో చచ్చుండేదాన్ని.అలా జరిగినా ఎంతబాగుండేది!'-

గోడకు చేరగిలపడి శూన్యంలోకి చూస్తూ అనుకోసాగింది అనసూయమ్మ.

'రేపు కాలేజీలో అందరికీ ఈ విషయం తెలిస్తేఎలా తలెత్తుకు తిరగాలి! వాడరేవు ఎక్స్‌కర్షన్‌కి వెళ్లినప్పుడు తను సముద్రంలో మునిగిపోతుంటే మొన్న సమ్మర్‌లో శ్రీధర్ తనను రక్షించాడు. వాడు రక్షించకపోయినా బాగుండేది!

'కిందటి సారి అంతర్ కాలేజీల క్రికెట్ కాంపిటీషన్స్‌లో తన తలకు బలంగా తగిలిన క్రికెట్ బంతి దెబ్బకు ప్రాణం పోయినా ఎంతబాగుండేది!' తెల్ల కాగితం మీదపిచ్చిగీతలు గీస్తూ అనుకోసాగాడు కిశోర్.

ముగ్గురు మనుష్యులు ఆ ఇంట్లో ఉన్నా ఎవరి ఆలోచనల్లో వాళ్లు నిర్వేదంగా, విచారంగా, నిశ్శబ్దంగా ఉడడంతో ఇల్లంతా శ్మశానప్రశాంతత అలుముకుంది. అనసూయమ్మ రాఘవరావు భార్య, కిశోర్ వాళ్ల పుత్రరత్నం.

ఆ ఇంట్లో వాళ్లంతా అంతవిచారంగా నిర్వేదంగా ఉండటానికి కారణం ఆ ఇంట్లో ఎవరూ చనిపోలేదు. ఎవరూ రోగగ్రస్తులూ కాలేదు. కానీ వాళ్ల దృష్టిలో అంతకన్నా ఘోరం జరిగిపోయింది. ఆ ఇంట్లో ఉండే యుక్తవయస్సు వచ్చిన ఓ అమ్మాయి అంటే-రాఘవరావు-అనసూయమ్మల కూతురూ, కిశోర్ చెల్లెలూ అయిన విజ్ఞత ఎదురింటి కుర్రాడితో లేచిపోయింది.

విజ్ఞత డిగ్రీ చదువుతూ లేచిపోయింది. పెళ్లి కావలసిన వయసులో లేచిపోయింది. కుటుంబసభ్యులందర్నీ దుఃఖసాగరంలో, అవమాన భారంతో తలలు పగులగొట్టుకు చావాల్సిన పరిస్థితుల్లోకి నెట్టేసి వెళ్లిపోయింది.

కని పెంచి, పెద్దచేసిన పిల్ల తమ రక్తసంబంధీకురాలు కనపడకుండా చెప్పాపెట్టకుండా దూరమై పోయినందుకన్నా సాంఘికసంప్రదాయానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి దూరమైపోయినందుకు ఆ కుటుంబం ప్రధానంగా చింతిస్తోంది. ఆత్మీయురాలు అదృశ్యమైపోయినందుకన్నా ఆత్మను గాయపరిచే సాంఘిక అవమానదృశ్యాలు వాళ్లను చింతాక్రాంతుల్ని చేస్తున్నాయి.

'కనిపిస్తే దాన్ని కత్తికో కండ క్రింద నరకాలి!' అనుకున్నాడు అన్నగారు కిషోర్.

'అట్లకాడ ఎర్రగా కాల్చి వాతలు పెట్టాలి' అనుకుంది తల్లి.

'ముండని ముసుగేసి కాళ్లు పోగొట్టి చదువు మానిపించి ఏ తలకు మాసిన వెధవకో ఇచ్చి పెళ్లి చేసేసి ఈ వచ్చిన మచ్చను తుడిచేసుకోవాలి' అనుకున్నాడు తండ్రి.

000

"ఏం చేద్దామండీ ఇప్పుడు?" ఆ నిశ్శబ్దవాతావరణాన్ని బద్దలు కొడుతూ అనసూయమ్మ. నూతిలోంచి వచ్చినంత బలహీనంగా ఉంది ఆమె స్వరం. ఆ ప్రశ్నలో ఆమె దిక్కుతోచని మానసికపరిస్థితి ప్రతిధ్వనిస్తోంది. మెదడు మొద్దుబారిపోయి కర్తవ్యతా విమూఢురాలైన వైనం, నియంత్రిత భారతీయ స్త్రీత్వం తాలూకు బేలతనం, సాంఘికమైన కట్టుబాట్ల క్రింద పడి నలిగి పోతున్న మాతృహృదయం తాలూకు ఆవేదన-అన్నీ ఆ ప్రశ్నలో రంగరించవున్నాయి.

రాఘవరావు భార్య వైపు నిస్సహాయంగా చూశాడు. ఆ చూపు అతని అయోమయావస్థకు అద్దం పట్టేలా ఉంది. 'అలా చూడకోయ్ రాఘవరావ్. నువ్వు ఈ కుటుంబానికి యజమానివి. సమాధానం పరిష్కారం చెప్పకపోతే చవట కింద జమ కడ్తారు' అని అతని హిపోక్రసీ మధ్యతరగతి డాంబికం అతన్ని అంతర్గతంగా హెచ్చరించింది. రాఘవరావు వెంటనే తన ముఖానికి ఉన్న అయోమయానికి బదులు, సీరియస్‌గా ఆలోచిస్తున్నవాడి ముసుగు తొడుక్కున్నాడు. "అదే ఆలోచిస్తున్నానోయ్!" అన్నాడు లౌక్యంగా.

"ఎంతసేపు ఆలోచిస్తారు? ఇప్పటికే రోజున్నర గడిచిపోయింది. ఊళ్లో వాళ్లకేకాక ఈ విషయం బైట ఊర్లలో ఉన్న మన బంధువులందరికీ తెలిసిపోయేదాకా ఆలోచిస్తూనే ఉంటారా?" ఆవేశంగా అన్నాడు కొడుకు కిశోర్.

"ఆవేశపడడం వల్ల ఏం ఉపయోగం లేదురా అబ్బాయ్! ఆలోచనలు రెడీమేడ్ వస్తువులు కాదు కొనుక్కోవటానికి. అందులోనూ ఇలాంటి క్లిష్టమైన విషయాల్లో చాలా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలి. లేకపోతే అవమానం రెట్టింపయే ప్రమాదం ఉంటుంది" అన్నాడు రాఘవరావు కొడుకుని ఉద్దేశించి.

'శహభాష్ రాఘవరావు! చాలా బరువైన డైలాగులు చెప్పావు. అద్గదీ, ఇలాగే ప్రవర్తించాలి సుమా! లేకపోతే కుటుంబంలో తేలిక అయిపోతావ్' అటూ ప్రశంసాత్మకవిమర్శతో మరోమారు అతన్ని హెచ్చరించింది అతని మధ్యతరగతి అభిజాత్యం.

"ఓ పనిచేస్తే ఎలా ఉంటుందండీ?" అంది అనసూయమ్మ. ఈ సారి ఆవిడ స్వరంలో బేలతనానికి బదులు రవ్వంత ఆశావహధోరణీ, చిన్న మెత్తు ఉత్సాహం కూడా ధ్వనించాయి. ఆవిడ మాట్లాడింది ప్రశ్నో, పరిష్కారమార్గానికి సంబంధించిన విషయమో అర్థంకాక రాఘవరావు భ్రుకుటి ముడిచి "అదేమిటో చెప్పేడవరాదూ?" అన్నాడు తన పురుషాధిక్యం ముసుగుచాటున ఆవిడేమన్నా మంచి పరిష్కారం చెప్తుందేమో అన్న ఆశను దాచుకుంటూ.

"అదేనండీ! మా తమ్ముడు శంకరాన్ని కలిసి ఏదైనా సలహా చెప్పమంటే బాగుంటుందేమో! వాడేదో దారి చూపించకపోడు" అనసూయమ్మ బెరుకు బెరుకుగానే నసిగింది. తనకన్నా చిన్నవాడి దగ్గరకు వెళ్లి దారికోసం దేబిరించమని భార్య చేసిన సూచన వెనక తన చేతకానితనాన్ని ఎత్తి

## సర్ సి.ఆర్. రెడ్డి

(క్రీ.శ. 1880-1951)

ఆంధ్రదేశంలో ఆధునికయుగంలో జన్మించిన మేధాసంపన్నులలో అగ్రశ్రేణికి చెందినవారు శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి. ఆయన చిత్తూరు జిల్లా కట్టమంచి గ్రామంలో జన్మించారు. చిత్తూరు, మద్రాసులలో విద్య అభ్యసించి 1901లో బి.ఏ. డిగ్రీతోపాటు రాజకీయ తత్వశాస్త్రాల్లో ప్రావీణ్యం చూపి పతకాలను ఆర్జించారు. 1906లో చరిత్రలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యారు. అక్కడ చదువుకొన్నప్పుడే కేంబ్రిడ్జి యూనియన్ అనే విద్యార్థిసమితికి అధ్యక్షుడయారు. 1907లో అమెరికాకు వెళ్లి చదువు కొనసాగించి తిరిగివచ్చి బరోడా కాలేజీలో



వైస్ ప్రిన్సిపాల్‌గా చేరారు. 1909లో మైసూరు ప్రభుత్వంవారి విద్యాశాఖలో అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా చేరి, తరువాత మైసూరు మహారాజా కళాశాలలో ప్రొఫెసర్ పదవిని చేపట్టి 1916 లో మైసూరు విద్యాశాఖకు ఇన్‌స్పెక్టర్ జనరల్ అయ్యారు. 1926 లో స్థాపించిన ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షుడై ఆ సంస్థను తన ప్రజ్ఞాబలంతో పెంపొందించారు. 1930లో బ్రిటిషు ప్రభుత్వం సత్యాగ్రహం పట్ల అవలంబించిన దమననీతిని నిరసిస్తూ ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షపదవికి రాజీనామా సమర్పించారు. తిరిగి 1936లో ఉపాధ్యక్షుడుగా ఎన్నికై కొనసాగారు.

బహుముఖప్రజ్ఞాశాలి రామలింగారెడ్డి తెలుగు వారికి చిరస్మరణీయుడు.

చూపిస్తోందేమో అనే అనుమానం ఉన్నా, ప్రస్తుతపరిస్థితుల్లో అంతకు మించి మరో మార్గంకూడా లేదని రాఘవయ్య మనసులో అనుకొని "రేపు వాడి దగ్గరకు వెళ్లి మాట్లాడి వస్తానైతే" అన్నాడు.

000

శంకరం స్వయానా రాఘవయ్యకు బావమరిది. అతను సెకండరీ గ్రేడ్‌టీచర్‌గా పని చేస్తున్నాడు. వయస్సు ముప్ఫయి సంవత్సరాలు వచ్చినా వివాహం చేసుకోకుండా ఇంకా బ్రహ్మచారిగానే ఉన్నాడు. అందుక్కారణం అతనికి సామాజికకార్యక్రమాల పట్లా, సంస్కరణల పట్లా ఆసక్తి తన బతుకు తాను బతుకుతూనే పేదలకు వీలున్నంత సహాయపడాలనే మనస్తత్వం బలంగా ఉండడమే. అతని దీన జనోద్ధరణలో భాగంగా నిరక్షరాస్యులను ఉద్ధరించటానికి అతను ప్రతిరోజూ రాత్రి 7 నుంచి 8 గంటల వరకు మురికివాడల్లోనూ, పేదలపేటల్లోనూ వయోజన పాఠశాలలు నడిపిస్తూంటాడు. ప్రభుత్వం ఆఫీసుల్లో పేదప్రజలకు అవసరమయ్యే పనుల కోసం వారికి అర్జీలు రాసి పెట్టడం, అందుకు అవసరమైన సలహాలు అందించడం లాంటి పనులు భుజాన వేసుకుని ప్రజాసేవ చేస్తూంటాడు. శంకరం విరివిగా పుస్తకాలు అధ్యయనం చేస్తుంటాడు. అప్పుడప్పుడు సామాజిక, రాజకీయసమస్యల మీద పత్రికలకు వ్యాసాలు రాస్తుంటాడు. గత-వర్తమాన రాజకీయాలు నిశితంగా పరిశీలిస్తుంటాడు. పై కారణాలన్నిటివల్లా బంధువర్గంలో అత్యధికులు, తమకు ఏ సమస్య వచ్చినా శంకరం దగ్గరకు సలహా-సంప్రతింపుల కోసం వస్తుంటారు. రాఘవరావు ఉంటున్న ఊరికి 50 కిలోమీటర్ల దూరంలో ఓచిన్న కుగ్రామంలో అతను టీచర్‌గా పనిచేస్తున్నాడు. బ్రహ్మచారిగానే ఉన్నాడు కనక స్వయంగా వంటచేసుకు తింటూంటాడు.

రాఘవయ్య మర్నాడు సాయంత్రం బయలుదేరి శంకరం ఉన్న ఊరు వెళ్లాడు. ఆయన వెళ్లేసరికి శంకరం వయోజనపాఠశాల కోసం ఎరుకల కాలనీకి వెళ్లాడని అతను అద్దెకు ఉంటున్న ఇంటి వారు చెప్పారు. వారి ద్వారా దారి తెలుసుకుని రాఘవయ్య ఎరుకల కాలనీకివెళ్లాడు.

## తిక్కన

(క్రీ.శ. 13వ శతాబ్ది)

ఆంధ్ర మహాభారత సౌధనిర్మాణంలో, మేలి భాగమైన పదునైదు పర్వాలకు రూపకల్పన చేసిన కవితాశిల్పారంగుడు తిక్కన. తిక్కన నిర్వచనోత్తరరామాయణాన్ని రచించి ఆంధ్ర మహాభారతంలోని పదునైదు పర్వాలను పూర్తిచేశాడు. చిన్నచిన్న తెలుగు పదాలతో రమ్యభావనను రూపొందించే విన్నాణాన్ని తెలుగువారికి తొలుత బోధించిన తెలుగుకవి తిక్కన. సూక్ష్మాతిసూక్ష్మ మనోభావాలను వ్యక్తం చేయుటంలో, అతి గంభీరపరమార్థాలను సులభంగా వివరించటంలో, సంస్కృతభాషసాయం లేకుండానే తెలుగు పదాలతో రమ్యకవిత్వాన్ని సృష్టించవచ్చని మొట్టమొదట నిరూపించినవాడు ఆ కవితాశిల్పి. జాత్యం కానప్పుడు మాత్రమే సంస్కృత పదాన్ని ఆయన విడిచిపెట్టాడు. తక్కిన సంస్కృతపదాలను మెలకువతో, ఆంధ్రభాషకు గంభీరతను చేకూర్చటం కోసం వినియోగించుకుని "ఆంధ్రావళి మోదముంబొరయ" మహాభారతాన్ని రచించాడు. కేవలం కవితారంగంలోనే గాక, రాజకీయ రంగంలోనూ అసమాన ప్రతిభాపాటవాలను ప్రదర్శించిన మహనీయుడు తిక్కన.



తిక్కన కవిపండిత పోషకుడు, ఉభయకవిమిత్రుడు. తన ఇంటినే ఒక విద్యాసంస్థగా రూపొందించిన దేశికోత్తముడు.

ప్రభుత్వం వారు కట్టించి ఇచ్చిన చిన్న చిన్న అగ్గిపెట్టెల్లాంటి ఇళ్లు ఓ యాభై దాకా ఆ కాలనీలో ఉన్నాయి. ఆ కాలనీ మధ్య గల ఓపెన్ స్థలంలో శంకరం స్కూలు నడుస్తోంది. ఓ పాతిక ముప్ఫయిమంది శంకరం బోధించే పాఠాలు వింటున్నారు. అక్కడ ప్రభుత్వం వారు వేసిన కరెంటు స్తంభం వెలుగులో ఈ పాఠశాల జరుగుతోంది.

స్కూల్ అనే ఆ వీధిబడిలో ఉన్న విద్యార్థులందరూ యువకులు కాదు. మధ్యవయస్సు వారు, వృద్ధులు, స్త్రీలు, కొందరు యువకులు ఉన్నారు. ఒక రకంగా దాన్ని వయోజనపాఠశాల అనవచ్చు. ఓ బ్లాక్ బోర్డు తన పక్కన నిలబెట్టుకుని దాని మీద చాక్‌పీసులో అక్షరాలు, గుణింతాలు రాసి ఉంచాడు శంకరం. విద్యార్థులందరూ ఇంకా పలకా, బలపం స్టేజిలోనే ఉన్నారు కానీ పుస్తకలు పట్టినట్లు లేదు.

పాఠం చెపుతూ తలెత్తిచూసిన శంకరానికి బావగారు కనిపించాడు. "రా బావా! రా! అక్కడే నిలబడి పోయావేం?" అంటూ సాదరంగా ఆహ్వానించాడు. రాఘవయ్య శంకరం దగ్గరకు వెళ్లి అతను చూపించిన కుర్చీలో కూర్చున్నాడు.

'ఇంత' హఠాత్తుగా వచ్చారు. అర్జెంటు పనా? అయితే చెప్పు. వీళ్లను పంపేస్తాను. రూమ్‌కివెళ్లి మాట్లాడుకుందాం" అన్నాడు శంకరం.

"అంత అర్జెంటేం కాదు. నీ పని కానియ్యి తర్వాత వెళదాం" అన్నాడు రాఘవయ్య. ఆయన ముఖంలో నీరసం, ఆందోళన కవళికలు చూసి శంకరానికి అనుమానం వచ్చింది. "అక్కయ్యా, పిల్లలూ అందరూ క్షేమమేనా?" అని అడిగాడు.

"నిక్షేపంగా ఉన్నారు. ఇంకెంతసేపు పడ్తుందేమిటి నీ కార్యక్రమం పూర్తి కావటానికి?" అన్నాడు.

శంకరం వాచీ చూసుకున్నాడు. ఏడున్నర అయింది. "ఇంకో అరగంట బావా" అన్నాడు.

"అయితే అర్జెంటేం లేదు. నీ షెడ్యూలు పని పూర్తి కానిస్తే పోదాం" అన్నాడు రాఘవయ్య. శంకరం తిరిగి తన బోధనాకార్యక్రమం ప్రారంభించబోయాడు.

ఈ లోగా ఓ పాతిక సంవత్సరాల ఎరుకల యువకుడు హడావిడిగా అక్కడికి వచ్చి

"ఒరే కోటిగా నువ్వుగానీ, ఇక్కడున్నోళ్లెవురేనా గానీ, నా పెళ్లాన్ని ఈ రోజు సాయంకాలం గానీ, ఉదయం కానీ చూశారా? మీ ఇళ్లకేమైనా వచ్చిందా?" అన్నాడు గట్టిగా.

ఒక్కసారి ఆ ప్రదేశం అంతటా నిశ్శబ్దం అలుముకుంది. స్కూల్‌లో ఉన్న అందరూ ఆ ప్రశ్న తాలూకు మాటలు అడిగిన వ్యక్తిని వెనక్కి తిరిగి చూశారు. అతను ఆ గూడెం యువకుడే. పేరు పకీరయ్య. అతను అడిగిన ప్రశ్నకు అతని పక్కింటివాడే అయిన కోటిగాడు అనేకోటయ్య సమాధానంగా "ఈ రోజు మీ ఆడోళ్లు కనపడలేదు. అది మా ఇంటికి రాలేదు. కానీ చాలా రోజులుగా చూస్తున్నాను. నువ్వేమో రిక్షాకు పోతావు గందా! ఆ టైమ్‌లో మీ పక్కింటి వెంకటిగాడు మీ ఇంట్లోకి దూర్తున్నాడు. మీ ఆడోళ్లతో ఆడికి కనెక్షన్ ఉందని మా ఆడోళ్లు కూడా సెప్పింది. మీ ఆడోళ్లు ఒక్కతే కనిపించటం లేదా? వెంకటిగాడు కూడా కనిపించడం లేదా?" అన్నాడు కోటయ్య.

"ఈ రోజంతా వెంకటిగాడూ ఎవ్వరికీ కనిపించలేదంట" అన్నాడు వకీరయ్య.

"మీ ఆడోల్లు అల్ల అమ్మగారింటికి ఏమైనా పోయిందేమో కనుక్కున్నావా?" కోటిగాడు.

"మద్దేనమే ఇచారించినాను. అది అల్ల అమ్మగారింటి కాడలేదు. అన్నాడు వకీరయ్య.

"అయితే ఇంక అనుమానమేముంది? ఇద్దరూ కూడబలుక్కుని లెగిసిపోయుంటారు" అన్నాడు కోటయ్య.

"ఈడి పెల్లాం, ఆ ఎంకటిగాడూ రోజూ ఆడే బాగోతం మేం సూత్తానే ఉన్నాం. ఈడేమో పగలంతా రిక్షాలాగుతూ ఊరిమీదుంటాడు. ఆ ఎంకటిగాడు పగలంతా ఈడి పెల్లాంతో కులుకుతూ రేత్తిళ్లు రిక్షాలాగుతూంటాడు. అనుమానం ఏంటికి ఆళ్లిద్దరూ ఉడాయించే ఉంటారు" అన్నాడు వకీరయ్య ఇంటికి దగ్గరగా ఉండే ఇంకో ఇంటాయన.

"అంతేనంటారా? అయినా దాని అన్నగాడిది ఈ వక్కూరే. అక్కడికేమన్నా పోయిందేమో ఇశారిస్తాను. అక్కడ లేకుంటే పచ్చులు ఎగిరి పోయినట్టే" అంటూ వకీరయ్య అక్కడినుంచి హడావిడిగా వెళ్లిపోయాడు.

రాఘవయ్యగారు ఆశ్చర్యపోయాడు. వకీరయ్య ఎంత ఓపెన్‌గా ఇంతమందిలో పెల్లాం లేచిపోయిందేమో అన్న అనుమానాన్ని క్లియర్ చేసుకోవటానికి మాట్లాడాడు అని. అంతకన్నా ఆనకు ఆశ్చర్యం కలిగించింది.విన్నవాళ్లందరూ ఎంత క్యాజువల్ విషయంగా తీసుకున్నారు అన్నది. ఈ వెనకబడిన కులాలవారిని ఎంత హీనంగా చూస్తోందీ సమాజం. కాని వాళ్లు ఎంత అడ్వాన్స్‌డ్‌గా ఉన్నారు ఇలాంటి విషయాల్లో ఉన్నతకులాలూ, మధ్యతరగతికి చెందిన తనబోటివాళ్లు ఎంత సంకుచితంగా వెనకబడి ఉన్నారో అనిపించింది. విశాలదృక్పథం, ఉన్నతచైతన్యం లేని వాళ్లు ఎంత ఉన్నతకులాల్లో జన్మిస్తే మాత్రం ఏం ఉపయోగం అనుకున్నాడు ఆయన.

"సరే మాస్టారూ! ఇవి రోజూ ఉండేవే. మా గూడేనికి ఇలాంటివేం కొత్త కాదు. మీరు పాఠం ప్రారంభించండి" అన్నారెవరో.

శంకరం ఓ పదినిముషాలు మర్నాటికి వాళ్లకు హోమ్ వర్క్ ఇచ్చి స్కూలు ముగించాడు ఆ పూటకు. విద్యార్థులందరూ ఎవరి తోవన వాళ్లు వెళ్లిపోయారు.

"బావా, వెడదాం పద" అంటూ గూడెం నుంచి రూమ్ వైపు నడక ప్రారంభించాడు శంకరం. అతన్ని అనుసరించాడు రాఘవయ్య.

రూమ్‌కి వెళ్లే దారిలోనే బస్ స్టాండ్ ఉంది. అక్కడిదాకా నడిచి వచ్చాక రాఘవయ్య, "శంకరం, నేను ఇంటికి వెళ్లిపోతాను. బస్ రెడీగా ఉంది" అన్నాడు ఆగిపోయి.

"అదేమిటి బావా! ఏదో అర్జెంటు విషయం మాట్లాడాలి అని కదా నువ్వు వచ్చింది. మాట్లాడకుండానే వెళ్లిపోతాననటావేంటి?" అన్నాడు శంకరం.

"అర్జెంటూ విషయమూ లేదు, పాడూ లేదు. కొంపలేం అంటుకుపోలేదు. నిన్న చూసి చాలా కాలం అయింది కదా, చూసి పోదాం అని వచ్చాను అంతే" అంటూ బస్ ఎక్కాడు రాఘవయ్య.

"అంతేనా! హడిలిచచ్చాననంటే నమ్ము, ఏం ఉపద్రవం వచ్చిందో అని" అన్నాడు శంకరం. రాఘవయ్య నవ్వి ఊరుకున్నాడు.

"అక్కయ్యనీ, పిల్లల్నీ అడిగినట్లు చెప్పు. రేపు ఆదివారంనాడు వస్తాను. వాళ్లను చూసి చాలాకాలం అయింది" అన్నాడు శంకరం.

బస్ బయలుదేరింది. శంకరం చెయ్యి ఊపాడు వీడ్కోలుగా.

000

ప్రయాణమధ్యంలో బస్‌లో కూర్చున్న రాఘవయ్యలో ఉన్న ఒత్తిడి అంతా తగ్గి కులాసా చిక్కినట్లు ఫీలయ్యాడు. దళితుల్లో, కిందికులాల్లో ఉన్నంతగా ప్రజాస్వామికవిలువలు పైకులాల్లో ఉండవు అనుకున్నారు. కానీ ప్రజాస్వామికం, విశాలదృక్పథం, ఉన్నతచైతన్యం గురించి మాట్లాడేది మాత్రం వీళ్లే. మాట్లాడటం చేతకాకపోయినా మాట్లాడకపోయినా పై లక్షణాలను జీవనవిధానంగా అమలు జరిపేది మాత్రం క్రింది కులాలవాళ్లే అనుకున్నాడు రాఘవయ్య.

000

రాఘవయ్య ఇంటికి తిరిగి వెళ్లిన దగ్గరనుంచీ "మా తమ్ముడేమన్నాడు? చెప్పరేమిటి?" అంటూ విడిచిపెట్టకుండా తగులుకుంది అనసూయమ్మ.

కొడుకు కూడా "మావయ్య ఏమన్నాడు?" అని ఒకటికి రెండు మూడుసార్లు అడిగాడు.

"విజ్ఞతా, దాన్ని తీసుకుపోయిన కుర్రాడూ ఎక్కడున్నా వెతికిపట్టుకుని ఇద్దరికీ పెళ్లి చెయ్యమని చెప్పాడు. ఆ పని మీదే బైటకు పోతున్నాను" అంటూ చెప్పులు తొడుక్కుని బైటకు వెళ్లిపోయాడు రాఘవయ్య.

అనసూయమ్మ, కిశోర్ ఇద్దరూ అవాక్కయిపోయారు. ■

## బళ్లారి రాఘవ

(క్రీ.శ. 1880-1946)

'నాటకకళ సముద్ధరణ కోసం దివి నుండి భువికి దిగివచ్చిన గంధర్వుడా! అనిపించుకొని తన జీవితకాలంలోనే అనన్యకీర్తిని ఆర్జించిన కళాతపస్వి బళ్లారి రాఘవ. ఆయనే తాడిపర్తి రాఘవాచార్య. బళ్లారిలో స్థిరనివాసం ఏర్పరచుకోవడంతో బళ్లారి రాఘవ అనే పేరు స్థిరపడిపోయింది.

చిన్ననాటి నుంచే రాఘవకు నాటకాలంటే ఆసక్తి ఉండేది. చిన్న వయసులోనే ఆయన రంగస్థలంపై అడుగు పెట్టాడు. విద్యాభ్యాసం సాగిస్తున్న రోజుల్లోనే కన్నడ, ఇంగ్లీషు, తెలుగు నాటకాలలో ఆయన పాల్గొనేవాడు. 1905లో బి.ఎల్. పట్టా పొంది బళ్లారిలో న్యాయవాదవృత్తి చేపట్టినప్పటికీ రంగస్థలజీవితంపైనే ఎక్కువ మక్కువను ప్రదర్శిస్తూవచ్చాడు. 1906లో 'ఒథెల్లో' అనే ఆంగ్లనాటకంలో ఆయన నిర్వహించిన 'ఒథెల్లో' పాత్ర మిక్కిలి ప్రశంసలందుకున్నది. 'సుమనోరమ' సభవారి నాటకప్రదర్శనలలో పాల్గొని అసమాననటుడుగా పేరుప్రఖ్యాతులు గడించాడు. తెలుగు, కన్నడ, ఆంగ్లనాటకరంగాలలో సాటిలేని మేటినటుడుగా ఆయన కీర్తి గడించాడు. కళాసేవనే ప్రథమబాధ్యతగా స్వీకరించి, నాటకం వల్ల తనకు వచ్చే ఆదాయాన్ని కళాసంస్థలకు, కళాకారులకు సాయంచేయడానికి ఆయన వినియోగించేవాడు.

అభినయకళలో సమున్నత శిఖరాలనందుకున్న బళ్లారి రాఘవ తెలుగు నాటకరంగానికే కాదు, సర్వాభినేతలకూ ఆదర్శపాత్రుడు.

